ఆధ్యాత్మిక మాసం..కార్తీకం



- ఆలయాల్లో ప్రత్యేక పూజలు...
- నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం...

7

తిమ్మాపూర్‌లో భారీ కొండచిలువ



కొండచిలువను పట్టుకున్న స్నేక్ క్యాచర్ అబ్బుశేఖ్

లక్షెట్టిపేట, అక్టోబరు, 21 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం భారీ కొండ చిలువ రైతుల కంట పడింది. పంట పొలాల్లోని పొదల్లో సుమారు 12 అడుగుల కొండ చిలువను రైతులు గమనించి లక్షెట్టిపేట అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు పాములు పట్టే వ్యక్తి సహాయంతో గ్రామానికి వెళ్లి పామును పట్టుకున్నారు. చెల్లంపేట అటవీప్రాంతంలో వదిలిపెట్టినట్లు అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ అల్తాప్ వెల్లడించారు.

లారీ ఢీకొని తీవ్రగాయాలు

లక్షెట్టిపేట, అక్టోబరు, 21 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామ రాష్ట్ర రహదారిపై మంగళవారం లారీ ఢీకొని పంజాబ్‌కు చెందిన పవన్‌కుమార్‌కు తీవ్రగాయాలపాయ్యాయి. బాధితుడు హార్వెస్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జీవనోపాధి కోసం పంజాబ్ నుంచి ఇక్కడికి వచ్చి సూరారం వద్ద రోడ్డుపై నడుచుకుంటు వెళ్తుండగా లారీ ఢీకొట్టి కాలుపై నుంచి వెళ్లడంతో ఎడమ కాలు తెగిపడింది. రోడ్డు మొత్తం రక్తంతో నిండిపోయింది. సమాచారం అందుకున్న లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ ఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని అంబులెన్సులో చికిత్స నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

25లోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనీకత-మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవడానికి చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25లోగా పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం వంద సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డుమ్యాప్-తెలంగాణ రైసింగ్ విజన్ అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొని సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఇందుకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణ. జీవోవి.ఇన్/తెలంగాణ రైసింగ్ వెబ్‌సైట్‌లో సందర్శించాలన్నారు.

కస్తూర్బాలో విద్యార్థులకు అందని భోజనం



మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం

- బిల్లులు చెల్లించకపోవడంతో చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- మూడు నెలలుగా నిధులివ్వని రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాలో రూ. 90 లక్షల మేర బిల్లులు పెండింగ్
- విద్యార్థులను ఇళ్లకు పంపిస్తున్న ప్రత్యేక అధికారులు

మంచిర్యాల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నెలనెలా నిధులు విడుదల చేయకపోవడంతో కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో బాలికలకు భోజనం కూడా దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. మూడు నెలల నుంచి కాంట్రాక్టర్ల ఖాతాల్లో నగదు జమ కాకపోవడం తో సరుకులు సరఫరా చేయలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో తల్లిదండ్రులకు సమా చారం ఇస్తున్న స్పెషల్ ఆఫీసర్లు విద్యార్థినులను ఇళ్లకు పంపించి వేశారు. ఈ ఘటన నాలుగు రోజుల క్రితం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చోటు చేసుకుంది.

విడుదల కాని బిల్లులు ....

జిల్లాలో 18కస్తూర్బాగాంధీ విద్యాలయాలు ఉన్నాయి. వాటిలో 11స్కూళ్లకు అనుబంధంగా జూనియర్ కళాశాలు కూడా కొనసాగుతున్నాయి. ఆయా పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి వరకు మొత్తం 4,700 మంది చదువుతున్నారు. ఆయా పాఠశాలకు నెలకు సగటున రూ. 30లక్షల మేర నిధులు అవసరం అవుతాయి. జిల్లాకు సంబంధించి గత మూడునెలల నుంచి బిల్లులు విడుదల కావడం లేదు. దీంతో సరుకులు సరఫరా చేయలేక సంబంధిత కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. కొద్ది రోజులపాటు ఏదోలా తంటాలు పడి సర్దుకు వచ్చిన పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు (ఎస్‌ఓలు) కూడా ఇక సర్దుబాటు చేయలేక విద్యార్థులను ఇళ్లకు పంపించి వేశారు. జిల్లాలోని హాజీపూర్ మండలంలోని కస్బూ ర్బా గాంధీ విద్యాలయంలో ఈ నెల 11న ఈ ఘటన చోటు చేసుకుంది. పాఠశాల ఎస్‌వో స్వప్న 6నుంచి 9వ తరగతి విద్యార్థినుల తల్లిదండ్రులకు ఫోన్‌చేసి, పిల్లలను ఇంటికి తీసు కెళ్లాల్సిందిగా సమాచారం ఇచ్చారు. దీంతో ఆయా తరగతులకు చెందిన విద్యార్థులంతా భోజనం అందుబాటులో లేక ఇంటిబాట పట్టారు. విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం పాలు, అల్పాహారం, మధ్యాహ్నం ప్రొటీన్‌లతో కూడుకున్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి తిరిగి భోజనం పెట్టాల్సి ఉంది. దీని కోసం రాజేందర్ అనే కాంట్రాక్టర్..

(తరువాయి 7లో)

ఘనంగా దీపావళి వేడుకలు



దీపాలను వెలిగిస్తున్న మహిళలు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో దీ పావళి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుం చే ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. విశ్వనాథ ఆలయ అర్చ కులు నరహరి శర్మ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండగను జరుపుకుంటారని తెలిపారు. రాత్రి ఇళ్ల ముం దు దీపాలను వెలిగించి చిన్నారులు, పెద్దలు టపాసులు కాలుస్తూ ఉ త్సాహంగా గడిపారు.

నస్పూర్ : నస్పూర్ పట్టణంలో సోమవారం దీపావళి పర్వదినాన్ని వె లుగుల దివ్వెల దీపాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇం టి ముందర దీపాలు, విద్యుత్ లైట్ల అలంకరణలు, అరటి చెట్లు, పాల చెట్ల కొమ్మలతో అలంకరణలు, అందంగా అలంకరణ చేశారు. నూతన వస్త్రాలు ధరించి లక్ష్మీదేవి, ధనలక్ష్మి, సరస్వతీ దేవిలకు పూజలు నిర్వహించారు. వ్యాపార సముదాయాల్లో యజమానులు కొత్త ఖాతా పుస్తకాలు తెరిచారు. ఇళ్లలో కేదారి గౌరీదేవి వ్రతాలు, నోములు నిర్వహించారు. టపాసులు పేల్చి ఆనందోత్సవాల మధ్య దీపావళి వేడుకలను జరుపుకున్నారు.

అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి

- విధి నిర్వహణలో 191 మంది మృతి
- నివాళులర్పించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల క్రైం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతీ ఒక్క పోలీసు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో బ్లాక్ డే సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన వారికి ఆయన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 191 మంది విధి నిర్వహణలో భా గంగా మృతి చెందారన్నారు. వారి పేర్లను అడిషనల్ డీసీపీ అ డ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. పోలీసు అమరవీరుల కు టుంబ సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాలులర్పించారు. సాయుధ పో లీసులు శోక్ స్వస్త్ చేసి పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీ రుల కుటుంబ సభ్యులు మౌనం పాటించారు. పోలీసులు మహా నుభావులని పోలీసు అమరవీరులు చూపిన మార్గదర్శకాన్ని అ నుసరిస్తూ ప్రజల శ్రేయస్సుకు పాటుపడాలని ప్రరజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని చేయాలన్నా రు. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, వారు ఎల్లప్పు డు గుండెల్లో నిలిచి ఉంటారన్నారు. పోలీసు అమరవీరుల కు టుంబ సభ్యులకు పోలీసు అండగా ఉంటుందన్నారు. శాఖాప రమైన సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు అమరులకు వందనం సమర్పిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్, సీపీ అంబర్ కిషోర్ ఝా

శిథిలావస్థలో గ్రంథాలయ భవనం

- నూతన భవనం నిర్మించాలని కోరుతున్న నిరుద్యోగులు



జైపూర్‌లో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనం

జైపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 15ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. నిరుద్యోగుల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మండలకేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. దీంతో నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగంగా ఉండేది. ఈ భవనం ఐదేళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాఠకులు, నిరుద్యోగులు గ్రం థాలయానికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. యువత పుస్తకపఠనం, పోటీపరీక్షలకోసం చదువుకోవడానికి గ్రంథాలయానికి వస్తుంటారు. ప్రస్తుతం భవనం శిథిలా వస్థకు చేరడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని నిరుద్యోగులు, పాఠకులు కోరుతున్నారు.

నూతన భవనం నిర్మించాలి..

- సాయిముకేష్, జైపూర్



ప్రస్తుతం గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరింది. నిరుద్యోగులకు ఉపయో గపడే ఈ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి. ప్రస్తుతం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు విడుదల చేస్తున్నందున గ్రంథాలయంలో సౌక ర్యాలు కల్పించాలి. దీంతో నిరుద్యోగులకు ఎం తో ఉపయోగకరంగా ఉంటుంది.

డబుల్‌బెడ్‌రూం గృహాల్లో రాజ్యమేలుతున్న సమస్యలు

- పట్టించుకోని అధికారులు



రామకృష్ణాపూర్ పట్టణంలోని తారకరామ కాలనీలో డబుల్ బెడ్ రూం గృహాలు

మందమర్రిటౌన్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): రామ కృష్ణాపూర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు తారకరామ కాలనీ పాత పోలీసుస్టేషన్ ఎదురుగా నిర్మించిన 296 డబుల్ బెడ్‌రూం గృహాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత బీఆర్ఎస్ పాలనలో గృహాలను 2020 సంవత్సరంలో ప్రారంభించి నిర్మాణం చేపట్టారు. నాలుగేళ్లుగా వృ థాగానే ఉన్నాయి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గ నులశాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఈ గృహాలపై ఫోకస్ పెట్టారు. వెం టనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని తహసీల్దార్‌ను ఆదేశిం చారు. దీనితో ఆయన లాటరి పద్ధతిలో లబ్ధి దారులను ఎంపిక చేశారు. ఆగస్టు నెలలోనే 240మంది లబ్ధిదారు లకు గృహ యజమానుల పత్రాలు అందజే శారు. దీనితో లబ్ధిదారులు గృహాలకు గృహ ప్రవేశం చేయడానికి నిర్ణయించుకున్నారు. రెండేళ్లగా నిరుపయో గంగా గృహా ల్లో కొన్ని గృహాలకు సంబంధించి అద్దాలు పగిలిపోవ డంతో పాటు వాటి మరమ్మతులు చేయించు కునేందుకు తిరుగుతున్నారు. గృహాల్లో రోడ్లు లేకపోవడం, తాగునీటి, విద్యుత్‌సౌకర్యం లేదని వాపోతున్నారు. గృహాలను వినియోగంలోకి తేవాలని మంత్రివివేక్ లబ్ధిదారులకు పత్రాలు అందజేసినప్పటికీ ఈ సమస్య లతో అందులోకి వెళ్లేందుకు నిరాకరిస్తున్నారు. చుట్టు తాగునీటి అవసరాలను స్థానిక మున్సిపల్ అధికా రులు నీటి సరఫరాకు సంబంధించి పైపులైన్ నిర్మాణాలను చేపట్టాలని కోరుతున్నారు. ఉన్నఫలంగా ఈ గృహాల్లో తాగు ఉండేందుకు తాగునీరు లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఏదేమైన ఈ గృహాలను పంపిణీ చేసి రెండు నెలలు కావస్తున్న సమస్యల మూలంగా అవి యథాస్థితిలో ఉండడం గమనర్హం.

కరెంటు మీటర్లు బిగించుకోవాలి..

- తహసీల్దార్ సతీష్



ప్రభుత్వం గృహాలు లేని నిరుపేదల గృహ వసతి కోస మే డబుల్ బెడ్‌రూం గృహాలను లబ్ధిదారులకు అంద జేస్తుంది. రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన గనులశాఖ మంత్రి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశిం చారు. లాటరి పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేశాం. గృహయజమానులు కరెంటుమీటర్లు బిగించు కోవాలి. రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి. వీలైనంత త్వరగా లబ్దిదారులు గృహాల్లో గృహ ప్రవేశం చేయాలి.

కాళీమాతకు ఘనంగా పూజలు



కాళిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మందమర్రిరూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాళినగర్‌లో సోమవారం రాత్రి బెంగాళీ బక్తులు కాళిమాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కాళిమాతను దర్శించుకోవ డానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. సోమవారం రాత్రి 12 గంటల నుంచి మొదలైన పూజలు మంగళవారం ఉదయం 8 గంటల వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బోడ ధర్మేందర్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కాళి మాత హారతి, మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు రీనారాణిదాస్, కాశీనాధ చటర్జీ, హర్దన్‌కర్, దేవ్‌చటర్జీ, రబీంద్రమండల్, ధనంజయ మండల్, సుజన్‌దాస్, అమిత్‌కార్, సంతోష్ మాలో పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవో నాయకులు



కలెక్టర్‌కు పండగ శుభాకాంక్షలు చెబుతున్న టీఎన్‌జీవో నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంగళవారం టీఎన్‌జీవో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, నాయకులు సతీష్‌కుమార్, రామ్‌కుమార్, తిరుపతి, సురేం దర్, రాజేందర్, గోపాల్, ప్రశాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

మద్యం టెండర్ల గడువు పొడిగింపు



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్

మంచిర్యాల క్రైం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్ తెలిపారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్, తెలంగాణ ప్రొహిబిషన్ ఆదేశాల ప్రకారం మంచిర్యాల 73అప్లికేషన్ల స్వీకరణను ఈ నెల 23 వరకు పొడగించామన్నారు. మద్యం దుకాణ టెండర్‌కు కలెక్టర్ చేతుల మీదుగా ఈ నెల 27న శ్రీరాంపూర్‌లోని సీవీఆర్ గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు డ్రా తీస్తానని, అప్లికేషన్ చేసుకున్న అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు

- సీఐ ప్రమోద్‌రావు



టపాసుల దుకాణాల వద్ద తనిఖీ చేస్తున్న సీఐ ప్రమోద్‌రావు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణ బాణాసంచా దుకాణాల యజమానులు నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఎస్ హెచ్‌వో ప్రమోద్‌రావు అన్నారు. సోమవారం రాత్రి టపాసుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు నిరోధించేందుకు తగిన నీరు, ఇసుక, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. కొందరు యజమానులు అశ్రద్ధ వహిస్తూ కనీసం తగినంత ఇసుక తీసుకోకపోవడంతో వారిని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయనతో పాటు ఎస్సై మజానోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

మందమర్రిటౌన్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా దుబాయ్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అక్కడి ప్రతినిధులతో మంగళవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమని ప్రాంతాలు అని ప్రతినిధులకు వివరించానని తెలిపారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లమౌలిక సదుపాయాలు ఉన్నాయని చెప్పానని తెలిపారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే బాగా ఉంటుందని చెప్పానని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్ సెక్టార్ తదితరవాటిలో పెట్టుబడుల కోసం ప్రతినిధుల తో వివరించానని తెలిపినట్లు ఎంపీ పేర్కొన్నారు.



దుబాయ్‌లో ప్రతినిధులతో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

పుణ్యస్నానాలకు వెళ్లి యువకుడి మృతి

- పండుగ పూట విషాదం



శ్రీశైలం(ఫైల్)

కోటపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రొయ్యల పల్లి గ్రామానికి చెందిన దాగామ శ్రీశైలం (25) అనే యువకుడు సోమవారం ప్రాణహిత నదిలో పుణ్యస్నానాలకు వెళ్లి నదిలో గల్లైంతై మృతిచెందాడు. దీంతో పండగ పూట విషాధం అలు ముకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మరో 15 మంది మిత్రులతో కలిసి ఆల్గామ గ్రామ సరిహద్దులోని ప్రాణహిత నదికి పుణ్యస్నానానికి వెళ్లారు. స్నానాలు ముగించుకుని తిరిగి వచ్చే సమయంలో శ్రీశైలం లోతైన ప్రాంతానికి వెళ్లి నీట మునిగి గల్లంతైయ్యాడు. దీంతో సహచరులు కాపాడేందుకు ప్రయత్నించినా సఫలం కాలేదు. వెంటనే శ్రీశైలం కుటుంబీకులకు , పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్‌ఐ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకుని జాలర్ల సహాయంతో గాలింపు చేపట్టారు. గల్లంతైన శ్రీశైలం కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు కావడంతో మంత్రి వివేక్ ఆదేశాలతో పోలీసుల సహాయంతో రెస్క్యూటీం, అగ్నిమాపక దళ సిబ్బందితో పాటు గజ ఈతగాళ్లతో గాలింపు చేశారు. చీకటి పడేంత వరకు గాలించినా శ్రీశైలం ఆచూకీ దొరకలేదు. మంగళవారం ఉదయం నుంచే మరో మారు గాలింపు చేపట్టారు. శ్రీశైలం గ్లలంతైన ప్రాంతం లోతుగా ఉండడంతో పాటు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండగా ప్రవాహానికి కొట్టుకుపోయి ఉం టాడని భావించిన పోలీసులు మహారాష్ట్ర నుంచి బోట్లు తెప్పించి కిందిప్రాంతం వైపు గాలించారు. కాగా సంఘటన ప్రాంతం నుంచి సుమారు పది కిలోమీటర్లదూరంలోని అర్జునగుట్ట వద్ద శ్రీశైలం మృతదేహం లభించింది. మృతుని తండ్రి గతంలోనే మృతిచెందగా తల్లి చంద్రక్కతో పాటు సోదరి ఉంది. శ్రీశైలం అవివాహితుడు కాగా ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు.

ఫ్లై ఓవర్ నుంచి భార్యను తోసేసిన భర్త..

తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి

నస్పూర్, అక్టోంబరు 21 (ఆంధ్రజ్యోతి): భార్యపై ఉన్న అనుమానం ఆమె ప్రాణాలు తీసింది. నస్పూర్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి పై నుంచి జగన్నాథం రజిత (30)ను ఆమె భర్త ఆదివారం అర్ధరాత్రి తోసేయడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ కథనం ప్రకారం... సుల్తానాబాద్ మండలం కునుకుల గ్రామానికి చెందిన రజితతో మందమర్రి పట్టణం మూడవ జోన్ గాంధీనగర్‌కు చెందిన జగన్నాథం కుమారస్వామికి 2013లో వివాహం జరిగింది. వీరికి దనుష్ (12), అభిలాష్ (8), సాత్విక్ (5) ముగ్గురు కుమారులు ఉన్నారు. దంపతుల మధ్య కొద్ది రోజులుగా గొడవలు మొదలయ్యాయి. పెద్ద మనుషుల సమక్షంలో పలు మార్లు పంచాయితీలు కూడా జరిగాయి. అయినప్పటికీ కుమారస్వామిలో ఎలాంటి మార్పు రాలేదు. 15 రోజుల కింద మందమర్రి నుంచి పిల్లలతో కలిసి దంపతులు కనుకుల గ్రామానికి దసరా పండగకు వెళ్లారు. పిల్లలను అమ్మమ్మ ఇంట్లోనే వదిలి ఆదివారం రాత్రి మోటర్ సైకిల్‌పై భార్య రజితతో మందమర్రికి బయలుదేరారు. రాత్రి సమయంలో నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీసీసీ సమీపంలో గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే మాట్లాడుతామని చెప్పి ద్విచక్ర వాహనం ఆపాడు. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై భార్య రజితతో మాట్లాడుతూనే ఆమెను కిందకు తోసేసాడు. తలకు బలమైన గాయాలుకావడంతో రజిత అక్కడిక్కడే మృతి చెందింది. రోడ్డుపై ప్రయాణించే వారు పడిపోయిన మహిళను చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ అశోక్, ఎస్సై ఉపేందర్ రావులు సిబ్బంది వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రజిత తండ్రి పులిదిండి రాజేశం ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ తెలిపారు.



వ్యాపారులకే వరం సామాన్యులకేది ఫలం

- పాత ధరలకే వస్తువుల విక్రయాలు
- కుమరం భీం జిల్లాలో జీఎస్టీ అమలు తీరు
- పట్టించుకోని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు

వాంకిడి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): వంట సామగ్రి నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు జీఎస్టీ తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం మధ్య తరగతితో పాటు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపింది. వివిధ శ్లాబుల్లో మార్పులు చేయడంతో ధరల తగ్గింపుపై చిరుద్యోగులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. సంస్కరణలతో చాలా వస్తువులు సున్నా పరిధిలోకి రావడం లేదా ఐదు శాతానికి తగ్గించడం వినియోగదారుడికి ప్రయోజనకరంగా మారింది.

సెప్టెంబరు 22 నుంచి నూతన పన్నుల విధానం అమల్లోకి వచ్చినప్పటికి జిల్లాలో వాహనాల ధరలు మినహా ఎలక్ట్రానిక్, నిత్యావసర సరకులను వ్యాపారులు పాత ధరలతోనే విక్రయిస్తున్నారు. ఇప్పుడు విక్రయిస్తున్నవి పాత నిల్వలని వీటికి పాత శ్లాబులే వర్తిస్తాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త ఉత్పత్తులు వచ్చాక ధరలు తగ్గుతాయంటూ పలు చోట్ల వ్యాపారులు జీఎస్టీ విషయంలో దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు.

బిల్లులు ఇవ్వని వ్యాపారులు..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పలువురు వ్యాపారులు జీఎస్టీ వసూలు చేస్తున్నా బిల్లులు ఇవ్వడం లేదు. స్టేషనరి సామగ్రిపై కేంద్రం పన్నును పూర్తిగా ఎత్తివేసింది. జిల్లాలోని పలు దుకాణాల్లో పాత ధరల ప్రకారమే రాత పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయిస్తున్నారు. రైతులు ఉపయోగించే వ్యవసాయ పరికరాలు, వస్తువులపై 12, 18 శాతం ఉన్న జీఎస్టీని ప్రస్తుతం ఐదు శాతానికి ప్రభుత్వం తగ్గించింది. కొత్త జీఎస్టీ విధానంతో స్టీల్, సిమెంట్, ధరలపై 28 శాతంగా ఉన్న పన్నును 18 శాతానికి కేంద్రం తగ్గించింది.

జిల్లాలో పాత ధరలకే స్టీల్, సిమెంట్ విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా జిల్లాలో పాత ధరలకే వస్తువులను అమ్ముతూ... సొమ్ముచే సుకుంటున్నారు. కొందరు వ్యాపారులు రూ. లక్షల పన్ను ఎగవేస్తు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కాగా జీఎస్టీ 2.0 అమలు తీరు పై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ పెరిగితే విని యోగదారులకు మేలు జరుగుతుంది. వ్యాపారాలు సాగించే వారి విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి. జీఎస్టీ తగ్గింపుతో నెలకు జిల్లాలో వినియోగదారులకు రూ. లక్షల్లో ప్రయోజనం కలగనుంది.



నిరుపేదలు నష్టపోతున్నారు..

అజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ



కేంద్ర ప్రభుత్వం గత నెల 22 నుంచి జీఎస్టీ తగ్గించినపటికి వ్యాపారులు పాత ధరలకే వస్తువులను విక్రయించడంతో నిరుపేదలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రతి దుకాణంలో వస్తువులు కొనుగోలు చేసేందుకు పోతే పాత ధరలకు అమ్ముతున్నారు. మాకు ఇంకా కొత్త సరుకులు రాలేదని అందుకే పాత ధరలకు విక్రయిస్తున్నామని చెబుతున్నారు. జిల్లాలో వ్యాపారులు నూతన పన్నుల అమలు చేయాలి. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పర్యవేక్షించి పాత ధరలకు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.

లారీ ఢీకొని

ఇంటర్ విద్యార్థి మృతి

సుల్తానాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి శివారులోని ఓ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా నదీమొద్దీన్ (17) రోడ్డు దాటుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఖాజా నదీమొద్దిన్ సోమవారం రాత్రి మిత్రులతో కలిసి హాస్టల్ ఎదురుగా ఉన్న హోటల్‌లో టిఫిన్ తినేందుకు రాజీవ్ రహదారి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో పెద్దపల్లి నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ నదీమొద్దిన్‌ను వేగంగా ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఖాజా నదీమొద్దీన్ తల్లి సుమయ షిరిన్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కూలిన పెంకుటిల్లు

నెన్నెల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాత్రి పూట పెంకుటిల్లు కూలిపోగా, అందులోని వృద్ధ దంపతులు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఇటీవల వరకు భారీ వర్షాలు కురవడంతో మైలారం గ్రామానికి చెందిన ఈగం బాపు-లచ్చక్కల ఇల్లు దెబ్బతిన్నది. దానికి మరమ్మతులు చేసుకునే తాహతు లేక అందులోనే నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి ఒక్కసారిగా గోడ కూలే శబ్దం రావడంతో అప్రమత్తమై ఇద్దరు బయటకు పరిగెత్తారు. కొంత సమయం తరువాత ఇల్లు మొత్తం నేలకూలింది.ఏ కొంచెం ఆలస్యమైనా రెండు ప్రాణాలు పోయేవని పేర్కొన్నారు. కూలీ పని చేసు కుని బతికే తమకు ఇల్లు కూలడంతో నిలువ నీడ లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కోడి పందేలు

నిర్వహిస్తే చర్యలు

పెంచికలపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ హెచ్చరించారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కోడి పందేలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చెప్పారు. మండలంలోని మోర్లిగూడ గ్రామంలో సోమవారం సాయంత్రం కోడి పందే లు నిర్వహిస్తున్నట్లు అందిన సమారారం మేరకు దాడి చేశామని అన్నారు. ముగ్గురు వ్యక్తులతో పాటు వారి వద్ద ఉన్న రూ.9400 నగదు, మూడు కోడిపుంజులు స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

అడవి పంది మాంసం లభ్యం

ఎనిమిది మందిపై కేసు నమోదు

బెజ్జూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): అడవి పంది మాంసాన్ని తీసుకు వస్తుండగా అటవీ అధికారులు పట్టుకొని ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బెజ్జూరు రేంజ్ అధికారి ముసావీర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తలాయి గ్రామానికి చెందిన నలుగురు, పాపన్నపేట గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు సోమవారం సాయంత్రం ప్రాణహిత నది నుంచి అటవీ పంది మాంసాన్ని తీసుకు వస్తుండగా పక్కా సమాచారం మేరకు తమ సిబ్బంది తనిఖీలు చేపట్టగా అడవి పంది మాంసం లభ్యం కావడంతో ఎనిమిదిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన మాంసవ ఎక్కడ ఇనుంచి తీసుకు వన్నారు. పందిని ఎవరు చంపారనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అడవి పంది మాంసం తీసుకు వచ్చిన ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. రెండు రోజుల్లోగా పూర్తి వివరాలను వెల్లడిస్తామని రేంజ్ అధికారి తెలిపారు.

ఆదివాసీ సంస్కృతిని కాపాడుకుందాం



మహిళలతో కలిసి దండారి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

లింగాపూర్/జైనూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సంస్కృతిని కాపాడు కుందామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జైనూర్ మండలంలోని రాసిమెట్ట, భూసిమెట్ట, దేవుగూడ, జంగాం, సిర్పూర్(యు) మండలంలోని రాఘూపూర్ గ్రామాల్లో దండారి ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. దండారిలకు కానులకు సమర్పించారు. అనంతరం మహిళలతో కలసి దండారి నృత్యం చేసి అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్క రూ పాటుపడాలని సూచించారు. ఆదివాసీ లు తమ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ పాలనలో దండారి వేడుకలకు ప్రాధాన్యం ఇచ్చిదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పట్టించుకోవడంలేదని చెప్పారు. ఆదివాసీ బిడ్డలు ఘనంగా నిర్వహించుకునే పండుగకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు మడావి భీంరావు, మాజీ ఎంపీటీసీ భగవంత్‌రావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు క్వింటాళ్ల

రేషన్ బియ్యం పట్టివేత

నస్పూర్, అక్టోంబరు 21 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పట్టణంలోని సుందరయ్య కాలనీ, వెంకటేశ్వర టెంపుల్ చౌరస్తా వద్ద మంగళవారం మధ్యాహ్నం బొలోరో ట్రాలీలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నస్పూర్ పోలీసులు పట్టుకున్నారు. అదనపు ఎస్సై జితేందర్ సింగ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాలీలో పీడీఎస్ బియ్యం ఐదు క్వింటాళ్ల 14 సంచులు కనిపించాయి. బియ్యం బస్తాలు, వాహనాన్ని వదిలి పెట్టి పారిపోతున్న వ్యక్తిని పట్టుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన చింతల మోసెస్ అదుపులోకి బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్‌రావు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

చింతలమానేపల్లి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలోని డబ్బా గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు ప్రత్యేకించి సిర్పూర్ నియోజక వర్గానికి కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. మరుగున పడిపోయిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్లీ తాను అసెంబ్లీలో పలు సందర్భాల్లో లేవనెత్తి తెర మీదకు తెచ్చానని అన్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలోనే కాకుండా జాతీయ రహదారి నిర్మాణం విషయంలో కూడా తాను చొరవ తీసుకున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగక పోవడంతో ఆరు వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే పనులు మొదలు పెట్టి నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కర్జవెల్లి నుంచి గూడెం వరకు రోడ్డుకు మర మ్మతులు చేపడుతుండగా ఆయన పనులను పరిశీలించారు. రన్‌వెల్లి, గంగాపూర్ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఏడీఏ మనోహర్, వ్యవసాయాధికారి కార్తీష, హౌసింగ్ ఏఈ సాహిల్, కార్యదర్శులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు మల్లయ్య రాము, విజయ్, మోతిరాం, నానయ్య, రంగన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నియామకపత్రం అందిజేస్తున్న జనక్‌ప్రసాద్

శ్రీరాంపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ అన్నారు. ఐఎన్‌టీయూసీ ఓసీపీ అధికార ప్రతినిధిగా కర్నె లక్ష్మీనారాయణ, బదిలీ వర్కర్స్, జనరల్ అసిస్టెంట్స్ ఇన్‌చార్జిగా తోకల సురేష్ యాదవ్‌ను నియమిస్తూ జనక్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాలను వారికి అందించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు, నాయకులు కందుల శంకరయ్య, సదయ్య, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఓసీపీలది ముఖ్య పాత్ర

శ్రీరాంపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఉపరితల గనులది ముఖ్య పాత్ర అని బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల హక్కుల రక్షణకు తాము పాటుపడతామన్నారు. అనంతరం శ్రీరాంపూర్ ఓసీపీ పిట్ కార్యదర్శిగా కొర్ర నాగార్జున నాయక్‌ను నియమించారు. పదవులు కార్మికులకు సేవ చేయడానికేనని, అధిపత్యం చలాయించడానికి కాద ని ఆయన అన్నారు. సమావేశంలో ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐలవేణి శ్రీనివాస్, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా తిరుపతి, నాయకులు రాజారామ్, కిరణ్, బోడకుంట శ్రీధర్, కుంట రాజు, చొప్పరి శ్రీకాంత్, వెంకటరమణ పాల్గొన్నారు.

సీపీఆర్‌ఎంఎస్ పరిధిని పెంచాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసి రిటైర్ అయిన కార్మికుల సీపీఆర్‌ఎంఎస్(హెల్త్‌కార్డు) పరిధిని రూ.8 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచాలని బీఎంఎస్ బొగ్గు గనుల ఇన్‌చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన కోల్ ఇండియా యాజమాన్యం, బీఎంఎస్ ప్రతినిధుల మధ్య కోత్‌కతాలో సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఇందులో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రిటైర్డ్ కార్మికుల వైద్య ఖర్చుల కోసం సీపీఆర్‌ఎంస్ పథకంలో ప్రస్తుతం రూ. 8లక్షలకు పరిమితమైందన్నారు. ఈ మొత్తంతో సరైన వైద్య సౌకర్యం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.15లక్షలకు పెంచాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీ లించేందుకు సీఐఎల్ యాజమాన్యం అంగీకరించిందన్నారు. చర్చల్లో కీలక పాత్ర పోషించిన లక్ష్మారెడ్డికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజారెడ్డి, బీఎంఎస్ శ్రీరాం పూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



జాడి రవి(ఫైల్)

తాండూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకుశం గ్రామం లింగధరికోయగూడ కాలనీకి చెందిన జాడి రవి (30) అనే యువకుడు సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తాండూర్ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఎస్‌ఐ, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం రవి తండ్రి తానాజీ వ్యవసాయ పని నిమిత్తం స్థానిక పంట చేనులోకి వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి రవి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నాడు. వెంటనే రవిని చికిత్స కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. తన కొడుకు ఒంటరితనంతో ఉంటున్నాడని, మనో వేదనకు గురై ఎవరికి ఏమి చెప్పుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి తానాజీ ఫిర్యాదులో ఇచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

హత్య కేసులో ఒకరి అరెస్టు

దహెగాం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం గెర్రె గ్రామంలో శ్రావణిని హత్యకు పాల్పడిన నిందితుల్లో ఏ1 నిందితుడు శివార్ల సత్తయ్యను అరెస్టు చేసి మంగళవారం రిమాండుకు పంపినట్లు డీఎస్పీ వాహిదుద్దీన్ తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. హత్యకు పాల్పడిన ఏ2, ఏ3 నింది తులు పరారీలో ఉన్నారని చెప్పారు. పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సీఐ కుమారస్వామి, ఎస్సై విక్రమ్ ఉన్నారు.

శనగ విత్తనాల పంపిణీ

దహెగాం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో మంగళ వారం రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గల రైతులు 25 కిలోల బ్యాగ్ రూ.2085 చెల్లించి తీసుకోవాలని సీఈవో బక్కయ్య, ఏఈవో వంశీకృష్ణ తెలిపారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

ఆసిఫాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమర వీరుల తాగ్యాలు మరువలేనివని, వారి త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, అమర వీరుల కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి అమర వీరుల కుటుంబ సభ్యులను పలుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 21ని దేశ వ్యాప్తంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటామని చెప్పారు. ప్రజల భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు వీరులను ఈ రోజు స్మరించుకోవడం మన గౌరవకర్తవ్యమన్నారు. పోలీసులు ఎండనక, వాననక ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. అమరులైన అధికారులు, సిబ్బందిని స్మరిం చుకుంటూ వారి కుటుంబాలకు గౌరవం తెలియజేస్తున్నామన్నారు. అనంతరం కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ దేశ వ్యాప్తంగా వీర మరణం పొందిన పోలీసుల పేర్ల ను చదివి వినిపించారు. అనంతరం పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆర్ఐ పెద్దన్న జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, సీఐ రాణా ప్రతాప్, బాలాజీ వరప్రసాద్, అంజన్న, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ వాహిదుద్దీన్

యువత క్రీడలపై దృష్టి సారించాలి

పెంచికలపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడలపై దృష్టి సారించాలని డీఎస్పీ వాహిదుద్దీన్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం పోలీసు అమర వీరుల దినాన్ని పురస్కరించుకుని ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటిల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండాలని క్రీడలపై మక్కువ కనబర్చాలన్నారు. క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, ఎస్సై అనిల్‌కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

భీమారం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : భీమారంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో మంగళవారం బీమా చెక్కులను అందజేసినట్లు ఎస్‌బీఐ బ్యాంకు కార్యనిర్వహణ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. దాంపూర్ గ్రామానికి చెందిన అర్క సమ్మక్క ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో పేరు నమోదు చేసుకోగా ఇటీవల అనారోగ్యంతో ఆమె మృతిచెందిందని తెలిపారు. ఆమె భర్త నామిని అయిన అర్క పోచయ్యకు రూ. 2 లక్షల బీమా చెక్కు అందించినట్లు తెలిపారు. అలాగే భీమారానికి చెందిన మారం చందు ఇటీవల మృతిచెందగా నామిని అయినా ఆయన భార్య సుజాతకు రూ. 2 లక్షల చెక్కు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బ్యాంకులోని బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాల్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర పర్యవేక్షణ అధికారి రామచంద్ర, సిబ్బంది సతీష్‌కుమార్, తేజస్వి, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులకు కపాస్ కిసాన్‌యాప్‌పై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి ప్రభాకర్

కాసిపేట, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికల్లో కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పత్తి 8 నుంచి 12 శాతం లోగా తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటే పత్తిని సులభంగా అమ్ముకోవచ్చన్నారు. యాప్ గురించి ఏఈవోలు అవగాహన కల్పిస్తారని, సందేహాలుంటే వారిని సంప్రదించాలన్నారు. రైతు పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీధర్, సంధ్యారాణి, రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపిక

రెబ్బెన, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సెపక్‌తక్రా ఆర్గనైజేషన్ సెక్రెటరీ మల్లేష్ తెలిపారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన కొరల అభినవ రమ్యశ్రీ, ఆసిఫాబాద్‌కు చెందిన దురగం కీర్తన, రెబ్బెనకు చెందిన ఆడె రాజేందర్(కానిస్టేబుల్), మోతుగూడకు చెందిన చౌదరి రాందాస్‌లు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 23 నుంచి 27 వరకు గోవా రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలి పారు. ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర, జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, శిరీష, భాస్కర్, ఆర్.రామకృష్ణ, సతీష్, అనిల్‌గౌడ్, శ్రీధర్, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శంకర్, సదానందం అభినందించారు.



ఆధ్యాత్మిక మాసం..

కార్తీకం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు...
- గూడెం ఆలయంలో ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం...



నస్పూర్/దండేపల్లి అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దీపావళి మరుసటి దినం నుంచి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమవుతుంది. కార్తీక మాసంలో పుణ్య నది స్నానాలు ఆచరించడం ప్రాధాన్యత. కార్తీక పూజలతో ఆలయాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది. అన్ని రకాల శుభకార్యాలకు కార్తీక మాసం అనువైనది పండితులు చెబుతున్నారు. శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం కావడంతో ఈ మాసంలో ఆయా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్రపూజలతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహికులు నిర్వహిస్తారు. ఈ నెల 22 బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం....

కార్తీక దీపారాధన...

కార్తీకం మాసంలో గృహిణులు, యువతులు ఉదయమే స్నానం ఆచరించి తులసి కోట వద్ద దీపారాధన చేసి గౌరిదేవిని పూజిస్తే ఈశ్వరానుగ్రహంతో పాటు సౌభాగ్యాన్ని సకల శుభాలు కలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికత నెలకొనగా జన్మజన్మ పాపాలను హరించి అనంతమైన పుణ్య ఫలాలను ప్రసాదించే కార్తీకం మాసమని భక్తులు భావిస్తారు. కార్తీక మాసంలో నిత్యం స్నాన, దాన, జపాలు, పూజలు, వన భోజనాలు, దీపాలు చేయాల్సిన పూజా కార్యక్రమాలు. ఆలయాల వద్ద, తులసి కోట దగ్గర ఉసిరికాయల మీద దీపాలను వెలిగిస్తారు. భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించిన అనంతరం ఆయా ఆలయాల్లోని పూజారులకు దీపదానం చేస్తారు. తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల పౌర్ణమి రోజున కృతిక నక్షత్రం, శివుడు, విష్ణువు. అయ్యప్ప దీక్షలు, శ్రీ సత్యనారాయణ వ్రతాలు చేయడం ఈ మాసంలో ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు భక్తులు నిర్వహిస్తారు.

మంచిర్యాల జిల్లాలో బుధ వారం నుంచి కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయా లకు కార్తీక శోభను, ఉదయయే భక్తుల సందడితో ఆలయా లకు కొత్త శోభను తెచ్చిపెడుతుంది. కార్తీకమాసం సందర్భంగా ఆయా ఆలయాల వద్ద నిర్వాహకులు వివిధ అలంకరణలతో ముస్తాబు చేశారు.

కార్తీక శోభ...

శ్రీ మహా విష్ణువును తులసి దళాలతో కార్తీక మాసంలో పూజిస్తే ముక్తి దాయకమని, సకల శుభాలు కలుగుతాయన భక్తులు నమ్ముతారు. శివాలయంలో లింగార్చన, బిల్వార్చన అభిషేకాలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఈ మాసంలో విశేష ఫలితానిస్తాయని పండితులు చెబుతున్నారు. ఉభయసంధ్యాలలో గృహంలో, పూజ మందిరంలోనూ, తులసి సన్నిధిలోనూ, ఆలయాల్లోనూ దీపారాధన చేయడం ద్వారా ఇహపర సౌఖ్యాలను లభిస్తాయని భక్తులు విశ్వాసం. కార్తీక దీపాదానంలో ఆవు నెయ్యి ఉత్తమం.

గూడెంలో ఏర్పాట్లు చేసిన అధికారులు



గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి కార్తీక శోభ సంతరించుకుంది. బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కానుండడంతో ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు గూడెం దేవాలయాలు సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో కార్తీక మాసం ముగిసే వరకు గూడెం ఆలయలో భక్తులు సందడి నెల కొనున్నది.

ఉసిరి చెట్టుకు పూజలు...

కార్తీక మాసంలో సోమవారాల్లో లక్ష తులసీ దళాలు, బిల్వపత్రాలు, మారేడు దళాలతో శివ పూజా చేసిన భక్తులకు మహత్తర శక్తి కలుగుతుందని భావిస్తారు. కార్తీక పౌర్ణమి కోటలో తులసీ మొక్కతో పాటు ఉసిరి కొమ్మ, కాయలతో పెట్టి తులసి చెట్టు ప్రక్కన రాధా కృష్ణుడి విగ్రహాన్ని పెట్టి యువతులు పూజిస్తే కోరుకున్న వరుడు వస్తడని నమ్మకంతో పూజలను నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి శుభ దినాన ఉసిరిని దానం చేయడం వలన దారిద్ర్యం తొలగిపోతుందని భక్తులు భావిస్తారు. లలితదేవి సహస్రనామాలతో పూజిస్తే ఆ అమ్మ సకల సంపదలను ప్రసాదిస్తుందని, పౌర్ణమి రోజున దీపారాధన చేయడం మూలంగా శివుడి అనుగ్రహం లభిస్తుందని భక్తుల నమ్మకం.



కొత్తూరులో బోర్‌వెల్ ఏర్పాటు

నెన్నెల, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : కొత్తూరు గ్రామంలోని 5వ వార్డులో తాగునీటి సమస్యను కాంగ్రెస్ నాయకులు పరిష్కరించారు. వార్డులో బోరు లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ జలీల్ సమస్యను ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోరుకు నిధులు మంజూరు కాగా మంగళవారం బోరు వేయించారు. ఇక తమ నీటి బాధలు తప్పాయని అక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి బాధలు తీర్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

కరీంనగర్ క్రైం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ హాస్టల్‌లో లక్ష్మినర్సింహా అనే యువకుడు గత నెల 23న తన ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ నల్గొండలో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి సెల్‌ఫోన్‌ను లక్ష్మినర్సింహాకు స్టేషన్‌లో అప్పగించారు. కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్‌రెడ్డి అభినందించారు.

అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు

హాజీపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : నంనూరు పునరావాస కాలనీలో దీపావళి పర్వదినం సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐదు నెలల ఆలయ హుండీ లెక్కించారు. హుండీ ఆదాయం రూ 10 వేలు, ఒక వెండి ప్రతిమ, భక్తులు కోరికల చీటీలు హుండీలో వేశారు. ఇవే కాక ఇతర భక్తులు చందాల రూపంలో కానుకలు సమర్పించారు.

ఇదిలా ఉండగా ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఓబీ సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వడ్డే రాజమౌళి, మాజీ ఎంపీ టీసీ బాలరాజు, పెద్దపల్లి స్వామి, గోపు లింగయ్య, ఆకిరెడ్డి వెంకటే ష్‌లు ప్రత్యేక పూజలు చేశారు.

కస్తూర్బాలో విద్యార్థులకు అందని భోజనం

(5వ పేజీ తరువాయి)

టెండర్ దక్కించుకుని సరుకులు సరఫరా చేస్తున్నారు. అయితే బిల్లులు రాకపోవడంతో వారం రోజులుగా కాంట్రాక్టర్ సరుకులు పంపలేదు. దీంతో ఎస్‌వో సొంత డబ్బులతో సరుకులు తెప్పించి టిఫిన్, భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొనగా బయటకు చెప్పేందుకు వెనుకంజ వేస్తున్నారు.

ఒక నెల బిల్లులు విడుదల....

ఇదిలా ఉండగా ఆలస్యంగానైనా స్పందించిన ప్రభుత్వం ఎట్టకేలకు జూన్ నెలకు సంబంధించిన బిల్లులు విడుదల చేసింది. దీంతో ప్రస్తుతానికి విద్యార్థులకు భోజనం అందుతోంది.

సక్రమంగా నిధులు విడుదల చేయడం ద్వారా విద్యార్థుల తరగతులకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

అంబరాన్నంటిన దీపావళి సంబరాలు



బెల్లంపల్లిలో సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



దండేపల్లిలో టపాసులు కాలుస్తున్న గ్రామస్థులు

బెల్లంపల్లి, అక్టోబరు21 (ఆంధ్రజ్యోతి): పట్టణంతో పాటు మండలంలో సోమవారం దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల్లో లక్ష్మీ పూజలు నిర్వహించారు ఇండ్ల ముందు కాకర వత్తులు, టాపాసులు పేల్చి దీపావళి సంబురాలను నిర్వహించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కుటుంబ సభ్యులతో దీపావళి వేడుకలను నిర్వహించుకొని పట్టణంలోని పలువురి వ్యాపారస్తులను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

మందమర్రిరూరల్ : మండలంలో సోమవారం దీపావళి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో లక్ష్మీపూజలు నిర్వహించు కున్నారు. మంగళవారం కేదారేశ్వర నోములు నోచుకున్నారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

దండేపల్లి: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రాత్రి వెలుగులు నించే దీపావళి వేడులను ప్రజలు, భక్తులు అత్యంత ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. వ్యాపారస్థులు వారివారి దుకాణాల ఎదుట రక రకాలుగా విద్యుత్ దీపాలు, రంగురంగుల కాగితాలతో అరటి ఆకుల కొమ్మలతో అందంగా అలకరించారు. నూతన వస్త్రాలు ధరించి వ్యాపారస్థులు లక్ష్మీదేవి, ధనలక్ష్మి, సరస్వతి దేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ వ్యాపారులు కొత్త ఖాత పుస్తకాలను తెరిచి పూజలు చేశారు. ప్రజలు, భక్తులు తమ తమ ఇళ్లలో ప్రత్యేక కేదారి గౌరీవత్రాల నోముకుని పండగతో తమ జీవితాలు కాంతిమయం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రాత్రివేళ్లలో టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు.

కాసిపేట : మండలంలోని ప్రజలు సోమవారం దీపావళి పండగను ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మీపూజలు చేసుకున్నారు. రాత్రి ఇంటి ముందు దీపాలను వెలిగించి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

భీమారం : మండలంలో సోమవారం దీపావళి పండగను ప్రజలు ఘ నంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు లక్ష్మీదేవికి ప్రత్యేక పూ జలను నిర్వహించారు. కేదారేశ్వర వ్రతాలను చేసి వాయినాలు ఇచ్చుకున్నారు. రాత్రివేళ చిన్నారులు,యువకులు, మహిళలు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

కష్టాల కడలిలో అన్నదాతలు...

- కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో దెబ్బతిన్న పంటలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



సుందరశాలలో వరదలకు పూర్తిగా పాడైపోయిన పత్తి పంట (ఫైల్)

చెన్నూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి యేటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత నాలుగేళ్లపాటు కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా పంటలు నష్టపోగా, ఈ ఏడాది గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతంలోని పంట చేన్లు వరద పాలయ్యాయి. లక్షల రూపాయల అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులు పంటలు నీటి పాలు కావడంతో తలలు పట్టుకుంటున్నారు. కొందరు రైతులు అప్పులు చేసి పంటలు వేయగా వర్షాలకు నష్టపోవడంతో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సెప్టెంబరు నెలలో కురిసిన భారీ వర్షాలకు చెన్నూరు, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో సుమారు 2766 మంది రైతులకు చెందిన 6048 ఎకరాల్లోని పంటలకు నష్టం కలిగిందని వ్యవసాయాధికారులు ప్రాథమిక అంచనా వేశారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. నియోజకవర్గంలోని చెన్నూరు, కోటపల్లి, మందమర్రి, జైపూర్ మండలాల్లో భారీ వర్షాలకు పత్తి, వరి పంటలు దెబ్బతిన్నాయి. ప్రతియేటా వర్షాకాలంలో పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యవసాయాధికారులు పంటల నష్టంపై సర్వే చేస్తున్నారు. సర్వే పూర్తయిన తర్వాత నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి (ఫైల్)

యువకులకు వాలీబాల్ కిట్‌ల పంపిణీ



యువకులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎస్‌ఐ విజయ్‌కుమార్

భీమిని, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన యువకులకు మంగళవారం భీమిని ఎస్‌ఐ విజయ్ కుమార్ వాలీబాల్ కిట్‌లను అందజేశారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పెద్దపేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఫాతిమాబీకి 5 కేజీల బియ్యం, వంట సామగ్రిని అందజేశారు. సిబ్బంది వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

లింగాపూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పంట రుణాల కోసం వచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా బ్యాంక్‌లో ఫీల్డ్ అధికారిని నియమించాలని లింగాపూర్ మండల సామాజిక నాయకుడు జాదవ్ రాజశేకర్ మంగళవారం ఆదిలాబాద్‌లోని రీజినల్ మేనేజర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని టీజీబీలో పని చేస్తున్న ఫీల్డ్ అధికారి రెండు నెలల క్రితం బదిలీపై వెళ్లారన్నారు. బ్యాంకులో అధికారులు ఇప్పటి వరకు ఎవ్వరిని కుడా నియమించక పోవడంతో రైతులు పంట రుణాల కోసం చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని చెప్పారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసుల ప్రాణత్యాగం మరువలేనిది

కమాండెంట్ వెంకటరాములు

హాజీపూర్, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో పోలీసుల ప్రాణత్యాగం మరువలేనిదని కమాండెంట్ వెంకట్రాములు అన్నారు. మంగళవారం హాజీపూర్ మండలం గుడిపేట 12వ ప్రత్యేక తెలంగాణ పోలీసు బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ వెంకట్రాములు పాల్గొని విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగాలను స్మరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలు మరువలేనివని, ప్రతి సిబ్బంది వారి సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అమర వీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి జోహార్లు సమర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వరరావు, బాలయ్యతో పాటు ఇతర అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.





మందమర్రిలో మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మందమర్రిటౌన్ : పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ప్రజా, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు ప్రాణత్యాగాలు చేస్తున్నారని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వద్ద గల పోలీసు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అమరులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు పనిచేస్తున్నారని, ప్రజలందరు పోలీసులకు సహకరించాలన్నారు. నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్, కాసిపేట, దేవాపూర్, రామకృష్ణపూర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు



బుధవారం 22 అక్టోబరు 2025

- జిల్లాలో మిన్నంటిన దీపావళి సంబరాలు
- భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవీ పూజలు

ఘనంగా దివ్వేల పండుగ



విద్యుత్ వెలుగులలతో కాగజ్‌నగర్ మార్కెట్

కాగజ్‌నగర్‌లో నరకాసురుడి వధ చేపట్టిన ప్రజలు

ఆసిఫాబాద్ , అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా సోమవారం దీపావళి సందడి నెల కొంది. జిల్లా ప్రజలు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా ఇళ్లు, దుకాణాలను దీపాలతో అలం కరించారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవీ పూజలు నిర్వ హించారు. చిన్నాపెద్దా అంతా కలిసి బాణాసంచా కాల్చుతూ ఉల్లాసంగా పాల్గొన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతో పాటు రెబ్బెన, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి, సిర్పూర్(టి), కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు, పెంచికలపేట, దహెగాం మండలాల్లో దీపావళి పండగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో వ్యాపార, వాణిజ్య సమూదాయాలు వి ద్యుత్ దీపాలతో అలంకరించారు. పండుగను పురష్క రించుకొని మహిళలు తమ తమ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. బాణాసంచా విక్రయ కేంద్రాలు కిక్కిరిసి పోయాయి. వివిధ రకాల టపాసులు కొనుగోలు చేసేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా దుకాణాల వద్దకు చేరుకోవడంతో సందడి నెలకొంది. సాయంత్రం నుంచి రాత్రి వరకు బాణ సంచా పేల్చడంతో బాంబుల మోతతో జిల్లా కేంద్రం మారు మోగింది ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చుతూ వేడుకల్లో పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం నుంచి భక్తులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో లక్ష్మీ పూజలు నిర్వహించారు. అనంతర పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి పండుగ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నరకసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ మనలోని చెడు మీద విజయం రోజే దీపావళి పండుగ అన్నారు. దీపం అంటే వెలుగు అనే అర్థమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరిష్, వ్యాపారస్థులు గణపురం ప్రకాష్, కమల్ కిషోర్ బంగ్, జగదీష్ అసావా, హనుమాన్ అసావా, బంకట్ అసావా, జి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ సీఐ ప్రేం కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా వ్యాపార సంస్థల్లో, ఇళ్లలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నలు పెద్దలు తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య బాణాసంచా కాల్చారు. పండుగను పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఖుర్షిద్ హుస్సేన్ వినియోగదారులకు స్వీట్లు పంపిణీ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలయాల్లో దీపావళి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బాణాసంచా పేల్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. రెబ్బెన ఎస్సై వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.



కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ప్రజలు దీపావళి వేడుకులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగి చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామాల్లో ఉత్సహంగా టపాసులు కాల్చారు. వ్యాపారులు లక్ష్మీపూజలు నిర్వహించారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా సోమవారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం కేదారేశ్వర నోములు నోచుకున్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలో సోమవారం దీపావళి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాంకిడి ఎస్సై మహేందర్ పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఆదివాసీలు తమ సంప్రదాయం ప్రకారం గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ప్రజలు సోమవరం లక్ష్మీపూజలు చేశారు. పండగలో భాగంగా మంగళవారం రైతున్నలు పశువులకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వ్యాపారులు దుకాణ సముదాయాల్లో లక్ష్మీ పూజలు నిర్వహించారు. ఇళ్లు, దుకాణాలను విద్యుత్ దీపాలతో అలకంరించారు. అనంతరం బాణాసంచా కాల్చారు.



బెజ్జూరులో టపాసులు కాల్చుతున్న ప్రజలు



ఆసిఫాబాద్‌లో టపాసులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర భవి ష్యత్ రూపకల్పనకు ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుంచి సలహాలు, సూచనలు చేపటడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేను చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వేలో ఈ నెల 25 తేదీతో ముగుస్తుందన్నారు. సర్వేలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణ.జీవోవీ.ఇన్)/ తెలంగాణ రైజింగ్) అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ కోరారు.

రైతులకు రశీదులు ఇవ్వాలి



రిజిస్టర్ తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటి

వాంకిడి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎరువుల దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన మందులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటి అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రయ విక్రయాలకు, నిలువలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులు ఏదైనా సరుకులు కొనుగోలు చేసినా వెంటనే రశీదులు అడగాలన్నారు. అనంతరం మండలంలోని చిచ్‌పల్లి, సవ్వాతి, దాబా గ్రామాల్లో వ్యవ సాయ క్షేత్రాలను సందర్శించారు. ఆయన వెంట ఏఈవో రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

సిర్పూర్(టి), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): నగదు రహిత లావాదేవీలపై మంగళవారం మండల కేంద్రంలోని రైతుల వేదికలో నాబార్డు అధికారి అంజన్న రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి సురక్ష పథకానికి దరఖాస్తు చేసుకుంటే రూ.2 లక్షల ఇన్సూరెన్స్ అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం జేఈఓ రాకేష్, ఎస్‌బీఐ, సహకార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి

సిర్పూర్(యు), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మహగాం(పటేల్‌గూడ) గ్రామానికి చెందిన సేడ్మకి రామారావు(56) అనే ఉపాధ్యాయుడు మంగళవారం ఆనాగోగ్యంతో మృతి చెందారు. రామారావు నేట్నూర్ గ్రామ పంచాయతీ, మహగాం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల అలీగూడ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో మంగళవారం కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. అంతక్రియల కోసం మహగాం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం రాంబాయి, ఏసీఆర్పీలు మండాడి గాగ్రు, కనక బుచ్చిరాం రూ. 30 వేలు అందజేశారు. పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఘనంగా ఎంపీ గోడం నగేష్ జన్మదిన వేడుకలు

సిర్పూర్(యు), అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ నాయకులు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారరు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమ్ర భీంరావు,ఆడ వెంకటేష్,కనక నాగోరావు,గెడం నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకా వేయించాలి



పశువులకు టీకా వేస్తున్న సిబ్బంది

జైనూర్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): పశువులకు టీకా తప్పినిసరిగా వేయించాలని వైద్యులు సూచించారు. మండలంలోని జామ్ని గ్రామంలో మంగళవారం పశువైద్యాధికారులు పశువుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు వ్యాధి నిరోదక టీకా వేశారు. పశువుల యాజమానులు తమ పశువులను వ్యాధి నిరోదక టీకాలు వేయించుకోవాలన్నారు. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత చర్యలో భాగంగా టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యధికారి మురళీకృష్ణ, సిబ్బంది సికిందర్, ప్రకాష్, సూర్యకాంత్, మంగిలాల్ పాల్గొన్నారు.

కుమరం భీంకు ఘన నివాళి



మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు

బెజ్జూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం కుమరం భీం వర్ధంతిని సందర్భంగా భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం కుమరం భీ పోరాడారని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు తిరుపతి, సకారాం, చిన్నన్న, అమృత, బక్కయ్య, శ్రీనివాస్, మధుకర్, ఓంప్రకాష్, భిక్షమయయ, వెంకటేశ్వర్లు, రాములు, రాజారాం, యాదవరావు, సత్యవాస్, మహేష్, వినోద్, మల్లక్క, శారద, నవీన్, శారద, తార, భారతి, వైశాలి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి సిద్ధమవుతున్న కార్యాచరణ
- కొనసాగుతున్న గ్రామసభలు
- స్థానికుల సమ్మతితో పనుల గుర్తింపు
- నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం

ఉపాధి 'ప్రణాళిక'



పాట్నాపూర్ గ్రామసభలో చర్చిస్తున్న అధికారులు, ప్రజలు(ఫైల్)

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026-27 సంవత్సరంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రణాళిక రూపకల్పనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అక్కడి ప్రజల సమ్మతంతో పనులు గుర్తిస్తున్నారు. ఈ ప్రక్రియకు ఈనెలఖరులోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిం చారు. నవంబరు చివరి నాటికి పనుల లక్ష్యాన్ని ఖరారు చేయనున్నారు. పథకంలో భాగస్వాములైన కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజులు పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందులో భాగంగా ముందుగా గ్రామాలకు అవసరమైన పనులు గుర్తించడంతో పాటు ప్రజల అంగీకారం తప్పనిసరి కావడంతో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో పనులకయ్యే ఖర్చు వివరాలు తయారుచేసి తీర్మానాల ను ఉపాధిహామీ వెబ్‌సైట్‌లో పొందుపరిచి ప్రభుత్వ అనుమతి తీసుకొవాల్సి ఉంది.

మార్చితో ముగియనున్న నేపథ్యంలో..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో 2026-27లో చేపట్టే పనులను ఇప్పటి నుంచే గుర్తించనున్నారు. జిల్లాలోని 335 గ్రామపంచాయతీల్లోఈ నెలఖరులోగా గ్రామసభలు పూర్తిచేసి నవంబరులో మండలాల వారీగా తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించనున్నారు. వాటిని క్రోడిక రించి రాష్ట్రస్థాయిలో ఆమోదానికి ప్రతిపాదిస్తారు. కాగా అడిగిన వారికి పని కల్పించే లక్ష్యంతో అమలుచేస్తున్న ఉపాధిహామీ పథకం నిర్వహణ ఇకనుంచి గ్రామం యూనిట్ వ్యక్తిగత అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఉపాధి పనులు జిల్లా యూనిట్‌గా తీసుకొని నిర్వహిస్తుండగా ఒక గ్రామంలో పనులు ఎక్కువగా మరో గ్రామంలో తక్కువగా జరుగుతున్నాయి. పథకం ఉద్దేశం ప్రకారం పని అడిగిన 14 రోజుల్లోగా చర్యలు తీసుకోవాలి. ఎన్‌ఐసీ సాఫ్ట్‌వేర్ వివరాలు నమోదైతే పని కల్పిం చకుంటే నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుంది.

పనులు ఇలా..

పథకం ద్వారా సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, వనమహోత్సవం, పల్లె క్రీడా మైదానాలు వంటి పనులు, చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు, కాల్వల పనులు చేపట్టను న్నారు. ఈసారి భూగర్భ జలాలు పెంచేలా ఇంకుడు గుంతలు, పంట కాల్వలు, మట్టిదారులు, కందకాల తవ్వకాలు, పశువుల పాకల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం..
- దత్తారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి



ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల్లో నీటి సంరక్షణ పనులకు మొదటి ప్రాధాన్యం ఇస్తాం. వ్యవసాయ అనుబంధ మొక్కల పెంపకల, వ్యక్తిగత అభివృద్ధి పనులు, పశువుల కొట్టాల నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం, కోళ్లఫాం ఏర్పాటు, ఫిస్ ఫాండ్ పనులకు ప్రాధాన్యం కల్పిస్తాం. గ్రామసభల అనం తరం నివేదిక రూపొందిస్తాం.

బీఆర్ఎస్‌లో చేరికలు



కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

బెజ్జూరు, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం సలుగుపల్లి, సులుగుపల్లి గ్రామాల నుంచి బీజేపీ నాయకులు ఆత్రం రామయ్య, పప్పుల మహేందర్, దుర్గం రవిప్రాద్, ఆత్రం నారాయణలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని కోనప్ప సూచించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దహెగాం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): గెర్రె గ్రామానికి చెందిన గర్భిణి శ్రావణిని హత్య చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి (కేఏఎస్‌పీఎస్) నాయకులు డి మాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరి హారం అందజేయాలని, అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేఏఎస్‌పీఎస్, టీఏజీఎస్, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్‌పై అవగాహన

వాంకిడి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ కోసం బుధవారం మండలంలోని కోమటిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన నిర్వహించనున్నట్లు ఏవో కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలోఓ తెలిపారు. స్లాట్ బుకింగ్‌తో పాటు ఫోన్ నంబర్ మార్పు కోసం అవగాహన కల్పించనున్న ట్లు తెలిపారు. కనర్‌గాం క్లస్టర్‌లోని రైతులు తప్పనిసరిగా హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగి వివరాలు నమోదు చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఖజానా శాఖ నుంచి వేతనాలు తీసుకుంటున్న జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి పోర్టలోని హెచ్‌ఆర్ మాడ్యూల్‌లో ఈ నెల 22 లోగా తమ వివరాలు నమోదు చేసుకో వాలని జిల్లా ఖజానా శాఖ అధికారి భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు.

ఘనంగా దండారి సంబరాలు



దండారి నృత్యం చేస్తున్న ఆదివాసీలు

ఆసిఫాబాద్, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్ తుమ్మిగూడలో సోమవారం యత్మసూర్ దండారి సంబరాలను ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో, కాళ్లకు గజ్జెలు, ప్రత్యేక వేషధారణతో సంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేసుకుంటూ స్థానిక అంకమ రాజు ఆలయం వరకు చేరుకున్నారు. అనంతరం దండారి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద చేసిన గుస్సాడీ నృత్యాలు ఆకట్టుకున్నాయి. దీపావళి పర్వది నాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల క్రితమే జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ గూడాల్లో సందడిగా మారాయి. కార్యక్రమంలో నాయకులు ఆత్రం రవి, జ్ఞానేశ్వర, భుజంగ్‌రావు, పాండు, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో పత్తి పంట ధ్వంసం



కెరమెరిలో ధ్వంసమైన పత్తి పంట

కెరమెరి, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేలి(బి) గ్రామానికి చెందిన ఆదె నారాయణ, సయ్యద్ లాల్, ఆడె పాండురంగ్, ఆదె నాందేవ్‌లకు చెందిన పత్తి పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. సుమారు 15 ఎకరాల పత్తి పంటను ఆదివారం రాత్రి పందులు ధ్వంసం చేసి తీవ్రంగా నష్ట పరిచాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక వర్షాల కారణంగా పత్తి పంట అంత మాత్రమే ఉన్నదని చెప్పారు. కాస్తోకూస్తో కాసిన పత్తి కాయలను అడవి పందులు ధ్వంసం చేశాయని అటవీ అధికారులు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.